## బ్రిడ్జి కింద ఆక్రమణలు తొలగించాలి : శంకర్‌ముదిరాజ్

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సిద్దిపేట పాత బస్టాండు నుంచి కొత్త బస్టాండు వెళ్లే మార్గంలోని ప్రధాన బ్రిడ్జి కింద ఆక్రమణలు తొలగించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ హైమావతిని కలిపి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. బావిస్ కానా(22 కెనాల) బ్రిడ్జిగా పేరున్న అట్టి బ్రిడ్జి నేడు అక్రమణలకు గురికావడంతో కేవలం మూడు,నాలుగు కానాలే ఉన్నాయన్నారు. బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో అక్రమణల మూలంగా కానాలు మూసివేయడంతో వర్షాలు వచ్చినప్పుడు వరద నీరు పోవడానికి దారి లేక పట్టణంలోని ప్రధాన రోడ్లతో పాటు లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిడ్జి అక్రమణతోనే రోడ్లన్ని జలమయం అయినాయని తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే 22 కానాలు తెరిపిస్తే వరద నీటితో ఇబ్బందులు రావాన్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లలో లే అవుట్‌లకు పర్మిషన్ ఇవ్వద్దన్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తొడుపునూరి వెంకటేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.




## ఏసిబికి చిక్కిన ఉపాధి హామీ ఉత్తమ ఈసి

**చేర్యాల (మద్దూరు), ఆగస్టు 26,ప్రభాతవార్త**

ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధి హామీ ఈసిని లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. ఏసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌గా బండకింది పరుశరాములు విధులు నిర్వర్తిస్తున్నాడు. ఉపాధి హామీ బిల్లులు ఆమోదం, ఫైళ్ళ, చెక్ కొలతల కోసం ఉన్నత అధికారులకు పంపడానికి ఫిర్యాధుదారుని నుండి రూ.11,500 లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. దీంతో మంగళవారం పథకం ప్రకారం పరుశురాములుకు డబ్బులు ఇవ్వడంతో ఏసిబి డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి అధికారులు ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చి, కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ఈ నెల పంద్రాగస్టు నాడు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ అవార్డును అందుకున్నాడు.


జిల్లా కలెక్టర్‌తో కలిసి క్రీడజ్యోతిని వెలిగిస్తున్న ఎంపి రఘునందన్‌రావు

## ప్రజలు ఫిట్‌గా ఉండడానికి ఖేలో ఇండియాలో భాగస్వాములు కావాలి

### మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

దేశ ప్రజలు ఫిట్‌గా ఉండడానికి ఖేలో ఇండియాలో భాగస్వాములు కావాలని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు సూచించారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రీడాకారుల చేసిన గౌరవవందనం స్వీకరించి జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా కలెక్టర్ హైమావతితో కలిసి జెండా ఊపి క్రీడాకారుల ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలోకి వస్తున్నామని అలానే క్రీడల్లోను నంబరు వన్ స్థానంలోకి రావాలని ప్రతి ఎంపి కృషిచేస్తున్నారని తెలిపారు. మూడు నెలల పాటు గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి, జిల్లా, పార్లమెంటు స్థాయిలో టోర్నమెంట్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నార. జాతీయ స్థాయిలో 5 క్రీడలు, స్థానిక స్థాయిలో మూడు క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మెరుగైన ఆరోగ్యం కోసం మంచి భవిష్యత్ కోసం ఫిట్ ఇండియా కార్యక్రమంలో పాల్గొనలన్నారు. దేశ శక్తి, భవిష్యత్ యువతదేనని యువతను క్రీడల వైపు ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. వర్షాలతో మెదక్ పార్లమెంటు పరిధిలో అనేక చెరవులకు గండీలు పడడం రోడ్లు తెగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని శ్రీనగర్‌కాలనీ, హరిప్రియనగర్‌లోని ఇండ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరడంతో ఇబ్బందులు తప్పలేదన్నారు. లే అవుట్ ఇచ్చే ముందు ఎఫ్‌టిఎల్ ఇచ్చే ముందు చూసి పర్మిషన్ ఇవ్వాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. వరదల మూలంగా ఇద్దరు వ్యక్తులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. హెలికాప్టర్ రాలేని పరిస్థితి వలన వారు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, విభీషణ్‌రెడ్డి, తాటికొండ శ్రీనివాస్, బాసంగారి వెంకన్న, కాసనగొట్టు సంతోష్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలతో నిండుకుండల్లా చెరువులు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**మెదక్ టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లాలో అన్ని చెరువులు నిండుకుండని తలపిస్తున్నాయని, వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులు తస్మాత్ జాగ్రత్త అని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం భారీ వర్షాలు, వరదల కారణంగా కలెక్టర్ చెరువుల పరిస్థితిపై మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 2632 చెరువులు భారీ వర్షాల కారణంగా వరద నీటితో పూర్తిగా నిండిపోయి, నిండుకుండ లాగా ఉన్నాయన్నారు. 26 చెరువులు కోతకు గురైనాయని, ఇతర చెరువులు తూములు, హెడ్ వాల్వ్ దెబ్బతినే ప్రమాదాలు కనబడుతున్నాయన్నారు. వినాయక నిమజ్జన భక్తులు నిమజ్జన సమయంలో పోలీస్, రెవెన్యూ మున్సిపాలిటీ, పంచాయితీ అధికారుల సూచనలు సలహాలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## అనేక మంది ప్రాణాలు రక్షించిన ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్, పోలీస్ బృందాలు : ఎస్పీ శ్రీనివాసరావు

**మెదక్ టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మూడు రోజులుగా జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా రక్షణ చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి మొదటిసారిగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే బాధ్యతను పోలీసులు సమర్థవంతంగా నిర్వర్తించారన్నారు. ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్, పోలీస్ బృందాలు సమన్వయంతో పనిచేసి అనేక ప్రాణాలను రక్షించారన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినా చెరువులు, వాగులు, నదులు ఇంకా ప్రమాదకరంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తారని, ఎలాంటి సహాయం కావాలన్నా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## అంధకారంలో ఫరీద్ పూర్

### జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

**హవేళిఘనపూర్, ఆగస్టు 29,ప్రభాతవార్త:** విద్యుత్ లేక మూడు రోజులుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు మండల పరిధిలోని శుక్రవారం ఫరీద్పూర్‌కు వచ్చిన కలెక్టర్‌కు సర్దానా సబ్‌స్టేషన్‌కు భారీ వర్షాల కారణంగా విద్యుత్తు అంతరాయం కలిగింది త్వరగా మరమ్మత్తులు చేసి మా గ్రామానికి విద్యుత్తును సరఫరా అయ్యే విధంగా చూడాలని గ్రామస్తులు కలెక్టర్కు విన్నపించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తి నీటి విడుదల

### -ఇన్‌ఫ్లో 61460 క్యూసెక్కులు

**పుల్‌కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్టులోని వరద నీరు చేరుకోవడంతో ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తి దిగువకు వరద నీటిని వదులు తున్నారు. ఇంత వరకు ప్రాజెక్టు నుంచి 5 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలిన అధికారులు ప్రాజెక్టులోని వరద ఉధృతి తగ్గక పోవడంతో శుక్రవారం మధ్యాహ్నం మరో గేటు ఎత్తి (మొత్తం 6 గేట్లు) దిగువకు నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు 5,6,8,9,10,11 నంబర్ క్రస్ట్ గేట్లు ఎత్తి 59081 క్యూసెక్కులు, జల విద్యుత్ ఉత్పత్తి గేట్ల ద్వార 1889 క్యూసెక్కులు ఎత్తి 61460 క్యూసెక్కుల వరదను దిగువకు వదులుతున్నారు.


సింగూరు ప్రాజెక్టు దృశ్యం

# 508 గ్రామ పంచాయతీలలో ఓటర్ లిస్టులు రెడీ

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా శుక్రవారం కలెక్టర్ కె.హైమావతి జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 508 గ్రామ పంచాయతీలలో 4508 పోలింగ్‌స్టేషన్‌లో 2025 ఆగస్టు వరకు 6,55,958 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 508 గ్రామ పంచాయతీలలో ఓటర్ లిస్టు పబ్లిష్ చేయడం జరుగుతుందన్నారు. వేర్వేరుగా ఇంటి నంబరు ఉన్న కుటుంబసభ్యులను ఒకే వార్డులో చేర్చేలా సవరణ చేసినట్లు తెలిపారు. చనిపోయిన వారి వివరాలు లిస్టులో మార్కింగ్ చేసి వస్తుందన్నారు. ఇతరత్రా ఎలాంటి సందేహాలు ఉంటే గ్రామ పంచాయతీలలో లేదా మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిపివో దేవకీదేవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్ (అత్తు), బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు మోహన్‌లాల్, సీపీఐ మంద పవన్, జనార్ధన్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలను నిర్ణీత కాలంలోగా పూర్తి చేయాలి

జిల్లాలో పనుల జాతర కార్యక్రమంలో శంకుస్థాపన చేసిన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ సెంటర్‌లను ఏజెన్సీ ఫైనల్ చేసి వెంటనే పనులు నాణ్యత ప్రమాణాలుపాటిస్తూ నిర్ణిత కాలం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌లో శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద చేపడుతున్న పనులపై ఎంపిడివోలు, ఎంపిఓలు, పిఆర్ ఇంజనీరింగ్, గృహ నిర్మాణశాఖ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్‌లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈజీఎస్ కింద పండ్ల తోటల పెంపకం ఈ ఏడు లక్ష్యం 1335 ఎకరాలు నిర్దేశించడం జరిగిందని వర్షాకాలం దృష్ట టార్గెట్ విధిగా పూర్తి చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద డ్రైన్స్, కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణలకు స్థలం అన్వేషన్ చేసి పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 100 శాతం గ్రౌండింగ్ చేయాలని ఇల్లు కట్టుకోవడానికి సుముఖంగా లేనివారిని తొలిగించి అర్హులకు అందించాలన్నారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో రమేష్, డిఆర్‌డిఏ పిడి జయదేవ్ అర్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.


రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

# పిఎసిఎస్ చైర్మన్‌ల కొనసాగింపులో గందరగోళం

### అందని ఉత్తర్వులు..కుర్చీ వదలని చైర్మన్లు గాడి తప్పుతున్న సహకార వ్యవస్థ

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

పదవీ కాలం ముగిసినా సహకార సంఘాల పొడి గింపు ఉత్తర్వుల అస్పష్టత చట్టవిరుద్ధ పాలనకు దారి తీసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాల పదవీ కాలాన్ని తిరిగి రెండో పర్యాయం పొడిగించింది. వాస్తవానికి ఫిబ్ర వరి 14, 2025న రాష్ట్ర వ్యాప్తంగా సహకార సం ఘాల పదవీ కాలం ముగిసింది. స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించని ప్రభుత్వం పి.ఎసీఎస్ లకు కూడా ఎన్నికలను నిర్వహించలేదు. కాకపోతే సహ కార చట్టం బైలా ప్రకారం ఆరునెలలు పదవీకాలాన్ని పొడిగించింది. ఈ నెల 14తో పొడిగించిన పదవీ కాలం సైతం ముగిసింది, దీంతో సహకార సంఘాల పదవీ కాలం మరోసారి ఆరు మాసాలు పెంచుతూ ప్రభుత్వం జీఓ జారీ చేసింది. కానీ ప్రభుత్వం జారీ చేసిన జిఓ ఆధారంగా జిల్లాలోని సహకార శాఖ అధికారులు పిఎసిఎస్ పాలకవర్గాల పొడిగింపును కొనసాగించేలా ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది. రెండు వారాలు గడిచినా నేటికీ పిఎసిఎస్ పాలక వర్గాలకు డిసిఓల నుంచి పొడిగింపు ఉత్తర్వులు అందలేదు. ఈ పరిణామం పిఎసిఎస్ చైర్మన్లు, డైరె క్టర్లను ఒక రకంగా గందరగోళంలో పడేసినా, మరో పక్క చట్ట విరుద్ధంగా దర్జాగా పదవులను అనుభవి స్తుండటం పర్సన్ ఇంచార్జి కమిటీ సభ్యుల కొన సాగేందుకు ఉత్తర్వులు అధికారికంగా అందనంత వరకు సిఎసిఎస్ లావాదేవీల వ్యవహారాలను అపాల్సి ఉంది. సంగారెడ్డి జిల్లా పరిధిలో 53 పిఎసిఎస్ లు ఉన్నాయి. చట్టప్రకారం అయితే పర్సన్ ఇంచార్జీ లుగా చైర్మన్లు ఉన్న వారు అధికారిక ఉత్తర్వులు అం దేంత వరకు అధికారిక కూర్చీల్లో కూర్చోవడం కూడా సరైంది కాదని సహకార శాఖలో పనిచేసే సీనియర్ ఉద్యోగులు అభిప్రాయ పడుతున్నారు. పదవుల్లో లేని పర్సన్‌ఇంచార్జీ చైరున్లు కొంతమంది జాయింట్ చెక్ పవర్తో పిఎసిఎస్ సీఈఓలు జరిపే ఆర్థిక లావా దేవీలను అనుమతించకూడదు. జిల్లా సహకార శాఖ అధికారులు మాత్రం కళ్లు ఉండి చూడలేని గుడి వారన్న చందంగా వ్యవహారిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఇదిలా ఉంటే రెండో దఫా పర్సన్ ఇన్‌చార్జీల పదవీ కాలాన్ని పొడిగింపు నిమిత్తం జారీ చేసిన జిఓ ప్రభుత్వం ఈ పర్యాయం కొత్త మార్గ దర్శకాలను చేర్చింది. ఏ సహకార సంఘం అయితే ప్రస్తుతం పర్సన్ ఇందార్జీ కమిటీలుగా కొనసాగే పాలకవర్గ సభ్యులు తమ పదవీ కాలంలో సహకార సంఘాల నిర్వాహణను సహకార చట్టం నిబంధన లకు విరుద్ధంగా పనిచేసినట్లు గానీ, అవినీతి అక్రమాలకు తెరదీసినట్లుగా గుర్తించిన సంఘాలకు పదవీ కాలం పొడిగింపు వర్తింప చేయరాదని స్పష్టం గా పేర్కొన్నది. వాస్తవానికి జిల్లా సహకార శాఖ అధికారి సంఘాలను పదవీ కాలం పొడిగింపు. జాబితా నుంచి తొలగించి కొత్త వర్సన్ ఇంచార్జీల కమిటీలను నియమించుకునేలా డిసిఓలకు ప్రభుత్వం అధికారం ఇచ్చినా రాజకీయ ఒత్తిళ్లు ఎదురౌతాయోనన్న అనుమానంతో ప్రభుత్వం జారీ చేసిన, ప్రత్యేక ఉత్తర్వుల మేరకు పాలకవర్గాలను నియ మించడానికి జాప్యం కొనసాగిస్తున్నారన్న ఆరోప ణలు లేకపోలేదు. గత 15 రోజుల క్రితం సహకార సంఘాల వర్సన్ ఇంచార్జీ కమిటీల పొడిగింపును జి ఓ వెలుపడ్డప్పటికీ, నియామక ఉత్తర్వులు రాకపోవడంతో గందరగోళం నెలకొంది. అధికారిక ఉత్తర్వులు విడవలసినప్పటికీ కొందరు చైర్మన్లు 15 ఆగస్టు నాడు జాతీయ పతాకాలను ఎగరవేశారని తెలుస్తోంది. ఈ విషయమై సంగారెడ్డి డి సి ఓ ఆర్ కిరణ్ కుమార్ రెడ్డిని వివరణ కోరగా పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్ ల పదవి కాలం పొడిగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని, కానీ తదుపరి ఉత్తర్వులు రానందున పదవీకాలం పొడిగింపు ఆదేశాలు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు.

## వరద పొంతాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్

**హవేళిఘనపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

మంజీరా పోచారం వరదతో నష్టం జరిగే లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని సర్ధన. పోచమ్మరాళ్, జక్కన్నపేట్‌చ ఫరీద్ పూర్ గ్రామాలలో లోతట్టు ప్రాంతాలను వివిధ శాఖల అధికారులతో గ్రామాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదతో గ్రామాల ఆస్తి నష్టం పంట నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో ఉండా లని ఆయన సూచించారు. పంట పొలాలు పురాతన ఇల్లు కూల్పోవడం రోడ్లు, డ్రైనేజీలు కొట్టుకపోవడంతో గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నా యని వర్ష సూచిక తగ్గిన తర్వాత గ్రామాలలో పనులు చేపడతామని ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా రైతులు గ్రామస్తులు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆయన సూచించారు హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## మొలకెత్తిన పెసర

**కంగ్టి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** మండలం లోని ఆయా గ్రామాలలో చేతికి వచ్చిన పెసరి పంటలు, వానదేవుడు అందకుండా చేశాడని, అరుకాలం శ్రమించినా రైతు చేతికి రాకపోవడం తో రైతులు వానదేవునికి శాపన్ని ఇస్తున్నారు, కంగ్టి సంబందించిన ప్రతాప్‌రెడ్డికీ సుమారు 9ఎక్కరాలు పెసరి అలాగే 15ఎక్కరా ల పత్తి అరుతడి పంటలు వేసుకున్నారు, కానీ పెసరు చేతికి రాకుండా, అలాగే పత్తిలలో నీళ్లు నిలిచి పోవడం తో ఏమి తోచని పరిస్థితితులో రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి లు నెలకొన్నాయని ప్రభుత్వం సర్వే చేయించి నష్టం పరిహారం చెల్లించాలని తెలిపారు.

## భారీ వర్షనికి కూలిన ఇండ్లు

కంగ్టి, ఆగస్టు 29, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కంగ్టిలో గురువారం నాడు వర్షనికి తోట్ల అంబవ్వ, అలాగే సుతే పిరప్పాల పెంకుటిల్లు కూలిందని స్థానికులు తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు. ప్రభుత్వం చోరువా తీసుకోని, ఆర్థిక సాయం చేయాలని తెలిపారు.

# ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

సంగారెడ్డి జిల్లాలో నిర్వహించబోయే గ్రామ పంచాయతీల రెండవ విడత సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాకలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్ర శేఖర్, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ, ఓటరు జాబితాలు సక్రమంగా సిద్ధం కావడం ముఖ్యమని తెలిపారు. ఓటరు జాబితాలపై వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీల రెండవ విడత ఎన్నికలు విజయవంతంగా, శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించటానికి జిల్లా యంత్రాగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్ని కలు పారదర్శకంగా, శాంతియుతంగా జరిగేవిధంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకరించాలన్నారు. ముఖ్యంగా పోలింగ్ స్టేషన్స్ ,డ్రాఫ్ట్ లిస్ట్ పబ్లికేషన్, అలాగే గ్రామ పంచాయతీ డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టరల్ రోల్స్, వార్డ్ వైస్ ఎలక్టోరల్ లిస్ట్స్ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఒక కుటుంబంలోని అన్ని ఓట్లు ఒకే వార్డులో పొందుపరచే విధముగా సూచనలు జారీ చేశారు. ప్రచురితమైన ఓటరు జాబితాలలో ఎటువంటి లోపాలు, పొర పాట్లు, అభ్యంతరాలు ఉన్నచో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు 28వ తేదీ నుంచి 30వ తేదీలోగా వరకు తెలియజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. మండల స్థాయిలో సమస్య పరిష్కారంకాకపోతే జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి గారికి అప్పీలు చేయవచ్చును. ఆ అప్పీలు 31.08.2025 న విచారణకు తీసుకొని తుది నిర్ణయం ప్రకటించబడిందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పాషా, బి.ఆర్.ఎస్. తారా సింగ్, బిజెపి. మాణిక్‌రావు, సిపిఎం అడివయ్యా, సిపిఐ కృష్ణ, ఎంఐఎం యాకూబ్ అలీ, టిడిపి బదయ్య. బీఎస్పీ దేవిడ్ పాల్గొన్నారు.


రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య


రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేస్తున్న రైతులు

## యూరియా కోసం రైతులు రాస్తారోకో

### -పోలీసుల జోక్యంతో శాంతించిన రైతులు

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్దఎత్తున రైతులు యూరియా కోసం తూప్రాన్ రోడ్డులో రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన రైతులు, మహిళలు మాట్లాడుతూ పది రోజుల నుండి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా ఒక్క సంచి అందడంలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడంలేదని, రైతులకు కావాల్సిన యూరియాను ఎందుకు ఇవ్వడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులపై ప్రభుత్వానికి చిన్నచూపు ఎందుకని, రైతులు వ్యవసాయం చేస్తేనే దేశం బాగుపడుతుందన్నారు. రైతుకు కనీస అవసరమైన యూరియాను అందించకపోవడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వంలో యూరియా కొరత లేదని, ప్రస్తుతం కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ఎందుకు యూరియాను రాష్ట్రానికి ఇవ్వడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొద్దునిద్ర మానుకొని రైతుల కష్టాలను తీర్చాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మార్పు వస్తుందని అనుకున్నాం తప్ప రైతులకు కష్టాలు వచ్చే మార్పు వస్తుందని అనుకోలేదన్నారు. సుమారు 30 నిమిషాల పాటు రైతులు రోడ్డుపై బైఠాయించడంతో స్థానిక సిఐ రవికుమార్ సిబ్బందితో కలిసి రైతులకు యూరియా టోకెన్లు ఇప్పించడంతో శాంతించారు.

## పునరావాస కేంద్రాలను సందర్శించిన ఆర్డిఓ

**మెదక్ టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలమైంది. కళ్ల ముందే పాడి, పంట పొలాలు నీట మునుగుతుంటే ప్రజల కన్నీళ్లు ఆపడం ఎవరితరంకా లేదు. వేల ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి, చెరువు కట్టలు రోడ్లు ధ్వంసమయ్యాయి. మెదక్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఆర్డిఓ రమాదేవి సందర్శించి బాధితులను పరామర్శించారు. వరద బాధితుల ఏర్పాట్లు స్వయంగా పరిశీలించి ఆహారం, వైద్యం వివిధ వసతులు ఏ విధంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.


బాధితులతో మాట్లాడుతున్న ఆర్‌డీఓ రమాదేవి

## ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఇద్దరు కుమారుల కలిసి తల్లి అదృశ్యమైన సంఘటన ఈ నెల 27వ తేదీన కోహీర్ మండలంలోని దిగ్వాల్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం... దిగ్వాల్ గ్రామానికి చెందిన బందే కిష్టయ్య(35) పిరమిడ్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. ఈ నెల 27న కిష్టయ్య సాయంత్రం 5గంటలకు తన బార్య ఉష (32), కుమారులు కార్తీక్, రితిక్‌లు ఇంట్లో కానరాకుండా పోయారన్నారు. కానరాకుండా పోయిన భార్య, ఇద్దరు కుమారుల గురించి బంధువులు, సన్నిహితుల వద్ద ఆచూకి కోసం గాలించగా వర్షంలో తడుస్తూ ఇద్దరు పిల్లలతో బస్టాండ్ వైపు వెళ్లినట్లు భర్త తెలుసుకున్నాడన్నారు. అయితే ఉష తన ఇద్దరు పిల్లలో పుట్టింటికి వెళ్లలేదని తెలుసుకున్న కిష్టయ్య కోహీర్ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ వివరించారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**బెజ్జంకి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** జీవనోపాధి లేక మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని బెజ్జంకి మదిర ఎల్లంపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. సంగెం రాజేందర్(28) ఇంటి నుంచి వెళ్లి రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో చుట్టూ పక్కల వెతకగా గ్రామ శివారులోని రైతు పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధిత కుటుంబీకులు తెలిపారు. జీవనోపాధి లేదని బాదపడుతుండే వాడని.. ఇటీవల పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్ఐ శంకర్‌రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం తాగి మంజీరాలో దూకిన వ్యక్తి

### -గాలిస్తున్న ప్రిస్క్యూ బృందం

**చౌటకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఓవ్యక్తి మద్యం తాగి మంజీర నదిలో దూకి గల్లంతైన సంఘటన శుక్రవారం మండలపరిధిలోని శివంపేటలో చోటు చేసుకుంది. పుల్‌కల్ ఎస్ఐ విశ్వజన్ కథనం ప్రకారం... శివంపేట్ గ్రామానికి చెందిన బడంపేట మల్లాగౌడ్ (45) మద్యానికి బానిసై భార్య సావిత్రితో తరుచూ గొడవ పడుతుండే వాడన్నారు. శుక్రవారం మద్యం తాగేందుకు భార్య డబ్బులు ఇవ్వకపోగా స్థానికంగా ఉన్న వైన్ దుకాణంలో మద్యం తీసుకుని మత్తుగా తాగి శివంపేట గ్రామ సమీపంలోని మంజీరా నదిలోకి దూకాడన్నారు. మంజీరా ప్రాజెక్టులో నీటి ఉధృతి అధికంగా ఉండటంతో నదిలోకి దూకిన మల్లాగౌడ్ గల్లంతయ్యాడన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ విశ్వజన్ సంఘటన స్థలానికి చేరుకుని రెస్క్యూ టీం సభ్యులతో గాలింపు చర్యలు చేపట్టామన్నారు. మల్లాగౌడ్ నదిలో దూకిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విశ్వజన వివరించారు.


మంజీరాలో గల్లంతైన వ్యక్తిని గాలిస్తున్న ప్రిస్క్యూ బృందం

## వైభవంగా వినాయక నవరాత్రోత్సవాలు

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. వివిధ సంఘాల ఆధ్వర్యంలో, పలు కళాశాలల్లో, వ్యాపార సముదాయాల్లో ఏర్పాటుచేసిన గణనాథులకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండగా పలు మండపాల వద్ద పూజల్లో పాల్గొన్న భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదాల వితరణ, రాత్రి అల్పాహార వితరణ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని భారత్‌నగర్‌లో సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలు పెద్దసంఖ్యలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుడు రాజశేఖరశర్మ మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరున్ని పూజిస్తే మహా పుణ్యం లభిస్తుందన్నారు. సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా గణపతిని ఏర్పాటుచేసి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, నాచారం దేవాలయ డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, విగ్రహ దాత మడిపడిగ గాలయ్య రాజేశ్వరి, నాయకులు బాలకిషన్, సంపత్, జిల్లా కళ్యాణ్, యాదయ్య, మల్లారెడ్డి, మర్యాల నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**వాసవి వినాయక్‌నగర్ కాలనీలో...**

మున్సిపల్ పరిధిలోని వాసవి వినాయక్‌నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన మట్టి గణపతికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొన్న గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, నాయకులు మహేందర్, స్వామిలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గత రెండు సంవత్సరాలుగా వాసవి వినాయక్‌నగర్ కాలనీలో సభ్యుల సహకారంతో మట్టి గణపతిని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే భక్తులకు స్టీల్ ప్లేట్లలో అన్నప్రసాదం, అల్పాహారం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి విగ్రహ దాత నేతి శ్రీలత సంతోష్, మాజీ వైస్ ఎంపిపి అత్తెల్లి లక్ష్మయ్య, లయన్ దొంతుల సత్యనారాయణ, ఉప్పల కృష్ణమూర్తి, అల్లాడి శ్రీనివాస్, కాశీనాథ్, అత్తెల్లి శ్రీనివాస్, గంగిశెట్టి పవన్, మల్యాల వెంకటేశం, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత

**చిన్నశంకరంపేట,ఆగస్టు 29,ప్రభాతవార్త:** మూడు రోజులుగా కురిసిన భారి వర్షాలకు మండల పరిదిలోని పలు గ్రామాలలో ఇండ్లు కూలిపోయాయి. చిన్నశంకరంపేటలో వర్షాలవల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలను శుక్రవారం అందించారు. కార్యక్రమంలో మంజుల, ఆకుల రాజు, మేడిశ్రీను పాల్గొన్నారు.

## టార్పాలిన్లు అందించిన ఎన్ఆర్ఐ

**చిన్నశంకరంపేట,ఆగస్టు 29,ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షానికి చిన్నశంకరంపేట పట్టణానికి నిరుపేద కుటుంబానికి చెందిన హుస్సేనా బేగం పూరిల్లు తడిసిపోయి ఉరుస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న చిన్నశంకరంపేట పట్టణ మాజీ సర్పంచి శంకరప్ప మనుమడు ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ బాధిత కుటుంబానికి టార్పాలిన్లు అందించారు. నిద్రబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చిన్నశంకరంపేట,ఆగస్టు 29,ప్రభాతవార్త:** మండలపరిధి ధర్పల్లి గ్రామానికి చెందిన గొల్ల సిద్దిరాములు అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. రూ.21వేల చెక్కు మంజూరు కాగా కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, కుమ్మరి ప్రవీణ్‌లు బాధిత కుటుంబానికి చెక్కును అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి సిద్దిరాంరెడ్డి, రాజు, మహేష్, సుధాకర్, రవి, యాదగిరి, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వర్షాలకు నష్టపోయిన బాధితులకు ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధి ఖాజాపూర్‌లో వర్షం వల్ల ఇల్లు కూలిపోయిన బాధితులకు టార్పాలిన్‌లను మహ్మద్ అక్బర్ ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో అక్బర్,తిగుళ్ల బిక్షపతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకునేందుకు చర్యలు : తహసీల్దార్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 29,ప్రభాతవార్త:** వర్షాల వల్ల నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మాలతి తెలిపారు. శుక్రవారం మండల పరిధి ఖాజాపూర్‌లో కూలిన నివాస గృహాలను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. అంబాజీపేట పెద్ద చెరువును పరిశీలించారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉందని ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నాడు.

## బ్రిడ్జి నిర్మించాలి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 29,ప్రభాతవార్త:** మండల పరిధి భాగీర్తిపల్లిలోని వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వ్యవసాయ పొలంలోకి వెళ్లే రహదారి పూర్తిగా కొట్టుకుపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 10 కిలోమీటర్లు తిరిగిపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు వంద ఎకరాలకు పైగా రైతులకు ఇబ్బందులు తప్పవని, కాలినడకన పోవాలన్నా కష్టమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వంతెనను నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వంతేన వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నర్సాపూర్ ఆగస్టు 29, ప్రభాతవార్త:** దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్సాపూర్ మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధి 14వ వార్డులో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాలు కలిగిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలందరూ పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు దోమల నిర్మూలన సీజనల్ వ్యాధులువ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త, హానికర చెత్తలను వేరు చేయుట గురించి వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కాలనీలో దోమలు వ్యాప్తి చెందాకుండా ఫాగింగ్ స్ప్రే చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడంవంటి పరిశుభ్రత కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ తోపాటు వార్డు అధికారులు ఉదయ్ కుమార్, జవాన్లు ఎల్లయ్య అశోక్ మునిసిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

## రైతులకు యూరియా పంపిణీ

**నర్సాపూర్ ఆగస్టు 29, ప్రభాతవార్త:** కొన్ని రోజులుగా రైతుల పంటలకు యూరియా ఎరువులు దొరకక దుకాణాల వద్ద క్యూలో నిలుచుని అనేక అవస్థలు పడ్డారు.అంతేగాక పలు చోట్ల నిరసనలు, ధర్నాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో నర్సాపూర్ వ్యవసాయ సహకార సంఘంకు శుక్రవారం ఒక లారీ యూరియా ఎరువు వచ్చింది. యూరియా వచ్చిందన్న విషయాన్ని తెలుసుకున్న రైతులు యూరియా కోసం కిక్కిరిసిపోయి బారులు తీరారు. ముందుగా అధికారులు రైతుల పట్టా పాస్ బుక్కు లను పరిశీలించి ఒక్కొక్కరికి ఒక బస్తా యూరియాను కేటాయించి టోకెన్లుఇచ్చారు. ఈ టోకెన్లు తీసుకొని రైతులందరూ యూరియా బస్తా కోసం బారులు తీరారు. ఇన్ని రోజులుగా యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈరోజు ఒక లారీ యూరియా రావడంతో కొంతమేర ఊరట కలిగింది. నర్సాపూర్ వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా ఎరువులను తీసుకోవడానికి రైతులు వేచి ఉన్నారు. మిగిలిపోయిన రైతులకు సైతం యూరియా ఎరువుల లోడులను తెప్పించి అందరి రైతుల పంటలకు సరిపడా అందించాలని పలువురు రైతులు కోరారు.

## దేవతల చెరువును పరిశీలించిన తహసీల్దార్

**వెల్దుర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన వెల్దుర్తి లోని దేవతల చెరువు నిండి అలుగు పొంగిపొర్లుతుండడంతో గ్రామంలోని యువకులు చిన్న పెద్దలు తండోప తండాలుగా తరలివెళ్లి ఆ దృశ్యాన్ని తిలకిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు స్థానిక తహసిల్దార్ బాలలక్ష్మి దేవతల చెరువును సందర్శిం చారు. మండలంలో అతిపెద్ద చెరువు అయినటువంటి దేవతల చెరువు నిండడంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సుమారు 220 ఎకరాల అకట్టు గల దేవతల చెరువులోకి గత మూడు నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి వరద నీరు భారీగా చేరుకోవడంతో నిండుకుండలా నిండి మతర్లు పొంగిపొర్లుతున్నాయి. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉందని ఇలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి తో పాటు ఆర్ఐ నర్సింగ్ యాదవ్ పాల్గొన్నారు.

# సుల్తాన్‌పూర్ జేఎన్టీయూలో ఇన్నోవేషన్ హబ్

### అంతర్జాతీయంగా అనేక అవకాశాలు


సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ కళాశాల

**చౌటకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోగల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నెక్స్ట్ జనరేషన్ సైబర్ సెక్యూరిటీ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటైంది. హబ్ ద్వార అంతర్జాతీయ స్థాయిలో అపార అవకాశాలు లభించనున్నాయి. కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తే వారి జీవితాల్లో వెలుగులు నిండటం తథ్యమని చెప్పడం అతిశయోక్తి కాదు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ కీలకంగా మారిన నేపధ్యంతో ఆ దిశగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఆవిష్కరణలు చేస్తున్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థల భాగస్వామ్యంతో విస్తృతమైన అవకాశాల కల్పనకు ఎంతగానో దోహదపడనుంది. ఇన్నోవేషన్ హబ్ ద్వారా పరిశోధనలు, స్టార్టప్‌లు, నైపుణ్య ఆధారిత అవకాశాలు దక్కనున్నాయి. అకడమిక్ స్థాయిలోనే కాకుండా వాస్తవ ప్రపంచంలో సైతం అపార ప్రయోజనాలు చేకూరనున్నాయి.

**చారిత్రక మైలురాయి-నిహిత (సిఎస్ఈ ద్వితీయ సంవత్సరం)...**

కళాశాలలో సైబర్ సెక్యూరిటీ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చారిత్రక మైలురాయి అని సిఎస్ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని నిహిత అభిప్రాయం వ్యక్తం చేశారు. డిజిటల్ సమాజంలో సైబర్ సెక్యూరిటీ అనేది తప్పని సరిగా మారిందన్నారు. బ్యాంకింగ్, హెల్త్ కేర్, పరిశ్రమలు, రక్షణ రంగం తదితర అన్ని ప్రాంతాల్లో సైబర్ ముప్పు పెరిగిందన్నారు. హబ్‌తో మేము వ్యక్తిగత, సంస్థల డేటాను రక్షించే పద్దతులను కాకుండా ఆధునిక టూల్స్, ఎథికల్ హ్యాకింగ్, డిజిటల్ ఫొరెన్సిక్ లాంటి అంశాల్లో ప్రాక్టికల్ ట్రెనింగ్ పొందగలుగుతున్నాయి. తమ అకాడమిక్ ప్రగతికి, కేరీర్ వృద్దికి, సమాజ భద్రతకు కొ కొత్త దారి చూపుతుందని అభిప్రాయ పడ్డారు.

**సమర్ధవంతమైన పరిష్కారాలకు ప్రేరణ-జయకుమార్ (సిఎస్ఈ ద్వితీయ సంవత్సరం)**

కళాశాలలో నెక్స్ట్ జనరేషన్ సైబర్ సెక్యూరిటీ ఇన్నోవేషన్ లైసెన్స్ పొందిన సైబర్ సెక్యూరిటీ టూల్స్, పరిశోదన సదుపాయాలు, వర్క్‌షాప్‌లు మా అకడమిక్ జ్ఞానాన్ని మరింతగా పెంచేందుకు దోహదపడతాయని కళాశాలలో ఎస్ఈ రెండవ సంవత్సరంలో విద్యను ఆర్జిస్తున్న యద్దనపూడి జయ కుమార్ అన్నారు. వాస్తవ ప్రపంచంలో ఎదురయ్యే ఫిషింగ్, డేటా బ్రీచ్ వంటి సమస్యలను ఆర్థం చేసుకుని వాటికి సమర్ధవంతమైన పరిష్కా రాలు కనుగొనడానికి తమకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. తాము విద్యార్థులుగా కాకుండా సమాజినక అవసరమైన సైబర్ వారియర్‌లుగా ఎదగగలుగుతామన్నారు.

**ఇప్పుడిప్పుడే ఉద్యోగ అవకాశాలు ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ నరసింహ...**

జేఎన్టీయూలో విద్యనుఅందుకుంటున్న విద్యార్థులకు ఇప్పుడిప్పుడే ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని ప్రిన్సిపాల్ గుగులోత్ నరసింహ అన్నారు. హబ్ ద్వారా విద్యార్థులు పరిశోధనలు చేసి అనుభవం గడిస్తున్నారన్నారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా అంతర్జాతీయ స్థాయిలో మంచి ఉద్యోగ అవకాశాలు అందుకుంటారన్నారు. కళాశాలలో విద్యను అందుకున్న ప్రవీణ్ 5 లక్షల రూపాయాల ప్యాకేజీతో ఉద్యోగం అందుకున్నట్లు గుర్తు చేశారు.

# తండాలకు బ్రిడ్జి నిర్మాణాలు, రహదారులు చేపట్టాలి

### పాలకులు మారిన ప్రజల సమస్యలు మారడం లేదు

**నారాయణఖేడ్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రం శుక్రవారం సబ్ కలెక్టర్ ఛాంబర్ లోఅందజేయడం జరిగింది.వివిధ మండలల్లో అనేక గ్రామాలు,బస్తి బాట సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ హారతి కి విన్నవించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి యన్,రమేష్ మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల బస్తి బాట సర్వేలు చేయాలని నిర్ణయించడంతో సర్వేలు చేయడం జరిగింది సర్వేల మాదిరిగా వచ్చిన సమస్యలు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో సువర్ణ థియేటర్ రోడ్డులో నీళ్ళు ఎక్కువ ఆగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అలాగే సేవాలాల్ చౌక్ నుండి గాంధీ విగ్రహం వరకు మంగల్ పేట్ నుండి రాజీవ్ చౌక్ వరకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించడంతో నాలుగుసార్లు కంకర వేస్తున్నారు తప్ప పర్మినెంట్ సొల్యూషన్ డాంబర్ లిక్విడ్ వెయ్యకుండా నామమాత్రం కంకర వేయడంతో చిన్నపాటి వర్షం పడి గుంతల మాయమవుతుంది అన్ని దీంతో సమస్య పరిష్కారం కావట్లేదని దీంతో నిధులు దుర్వినియోగం అవుతున్న పరిస్థితిని అన్నారు అలాగే మనూరు మండలం ఎల్గోయి అతి మేలా ఎంజి ఒక్కరెణి వెళ్లే రహదారి మరియు నాగలిగిద్ద మండలం ముక్తపూర్ నుండి నాలుగిద్ద మండలం వరకు అలాగే శిఖర ఖానా, కారం ముంగి, మొరిగి, వంతెన నిర్మించకపోవడం ఇతర తండాలకు సంబంధించి రవాణా రోడ్డు బాగా లేకపోవడంతో గ్రామాల నుండి మండలానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు సిర్గాపూర్ మండల కేంద్రంలో మరియు సంఘం చీమలపాడు గ్రామాల రోడ్లు నల్ల వాగు వంతెన రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో అక్కడ ప్రజ ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్న పరిస్థితి ఉందన్నారు అలాగే కంగ్టి మండలం భీమ్రా విలేజ్ బ్రిద్య నిర్మాణ పనులు వేగవంతం చేయకపోవడంతో మండలానికి వచ్చే వివిధ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు బ్రిడ్జి అయ్యేవరకు మోరం కంకర వెయ్యాలని అధికారులకు సూచించారు దీంతోపాటు నాగల్ గిద్ద మండలం మున్యా నాయక్ తండకు రోడ్డు లేక చదువుకోడానికి గ్రామస్తులు 79 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు అలాగే సిర్గాపూర్ లొంక తండా కు బ్రిడ్జ సౌకర్యం లేక వాగుల వంకలో నుండి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తండవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నారాయణఖేడ్ మండలం కాంజిపూర్ తండా కు స్వతంత్రం వచ్చిన నాటి నుండి మట్టి వంతెన వేస్తున్నారు తప్ప బిడ్జి వేయక పోవడంతో భారీ వర్షాలకు వంతెన కొట్టుకపోవడం దీంతో తాండవాసులు మరియు షార్ట్ కట్ కల్వేర్ట్ పిట్లం వెళ్లే ప్రధాన రహదారి అయినప్పటికీ ఇబ్బంది తప్పడం లేదని అన్నారు నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని మండల లో కొన్ని గ్రామాలకు అసౌకర్యంతమైన రహదారులు ఉండడంతో ఇతర పనుల కోసం చదువుల కోసం గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు ఎప్పటికప్పుడు అధికారులు సందర్శిస్తూ ప్రభుత్వం తీసుకెళ్లి ఇట్టి సమస్యలు పరిష్కారం అయ్యోవిధంగా చూడగలరని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాన్సిరాం సిపిఎం నాయకులు విజయ్ వివిధ గ్రామస్తులు అశోక్ వాసు ,రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.సబ్ కలెక్టర్‌ఉమా హారతి మాట్లాడుతూ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం 42 కోట్లు సాంక్షన్ చేసిందని సబ్ కలెక్టర్ గారు చెప్పుకొచ్చారు దీంతో కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని సబ్ కలెక్టర్ గారు విన్నవించడం జరిగింది త్వరలో కాంట్రాక్టర్లను పిలిచి పనులు ప్రారంభిస్తామని ప్రజల ఇబ్బందులు తొలగించే విధంగా వాళ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.


హాకీ క్రీడను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రవీణ్య

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**సంగారెడ్డి బ్యూరో ఆగస్టు 29, ప్రభాతవార్త :** సంగారెడ్డి అంబేద్కర్ గ్రౌండ్ లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా క్రీడాభిమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ క్రీడా దినోత్సవాన్ని జెండా ఊపి, హాకీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు మాట్లాడుతూ అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలని విద్యార్థులకు పుస్తకాలతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరం అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పు రావాలని, విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులు, రంగాలు ఎంచుకునే స్వేచ్ఛ కల్పించాలని సూచించారు. సెప్టెంబర్ 21వ తేదీ నుండి టీంల రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుందని తెలిపారు. రాబోయే డిసెంబర్ 25వ తేదీ (అటల్ బిహారీ వాజ్పేయి జయంతి) నాటికి జాతీయ స్థాయి క్రీడల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు.జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ నేషనల్ స్పోర్ట్స్ డే ఉద్దేశం ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. క్రమశిక్షణ, మానసిక ఎదుగుదల, స్పోర్ట్స్ స్పిరిట్ అభివృద్ధికి, క్రీడలు బలమైన పునాది వేస్తాయని వివరించారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. సానుకూల దృక్పథం విద్యా విజయానికి మూలాధారమని వివరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఖాసీం బేగ్, ఒలింపిక్స్ అసోసియేషన్ సెక్రటరీ చంద్రశేఖర్, బాక్సింగ్ అసిస్టెంట్ హనుమంత్ గౌడ్, వాలీబాల్ అసిస్టెంట్‌కృష్ణ, మచ్చేందర్, ఖోఖో హరికృష్ణ, హాకీ రాహుల్, సాయి కుమార్, టేక్వాండోవాసు, కరాటేవాసు, టీజీ పేటసుభాష్, పేట టీఎస్ గౌసుద్దీన్, రగ్బీకిష్టయ్య, ఉపాధ్యాయులు, పిఈటిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి : ఎస్ఐ

**పెద్దేముల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ అన్నారు. జిల్లా ఎస్పి నారాయన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పెద్దేముల్ మండలం ఓంలానాయక్ తాండాలో వికారాబాద్ జిల్లా పోలీస్ కళాబృందంచే వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ వేణుకుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, కోకైన్, మత్తుపదార్థాలు నిషేధించడమైనదన్నారు. రోడ్డు భద్రతానియమాలు పాటించాలని, మద్యంసేవించి వాహనాలు నడప వద్దని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో కరెంటుస్తంభాలు, ట్రాన్స్‌పార్మర్లను ముట్టరాదని అన్నారు.

## రోడ్డును బాగు చేయాలి : తహసీల్దార్

**నర్సాపూర్ ఆగస్టు 29, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల్ లింగాపూర్ గ్రామ కొమ్మన్ చెరువుకు వెళ్లే రోడ్డు ఇటీవల కురిన భారీ వర్షాలకు ధ్వంసం కాగా ఈ ధ్వంసం అయిన రోడ్డును వెంటనే రెండు రోజుల్లో బాగు చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో పర్యటించి వర్ష బీభత్సానికి గురైన ఇండ్లను చెరువు కట్టలను రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాపూర్ కొమ్మన్ చెరువు నిండుకుండలా మారి అలుగు ఉవ్వెత్తున పారుతున్న నేపథ్యంలో ఆ చెరువుకు వెళ్లే రోడ్డు ఎక్కువగా నీళ్లు రావడంతో పూర్తిగా తెగిపోయింది అన్నారు దీంతో గ్రామ రైతులు పొలాలకు వెళ్లాలంటే చెరువుకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ ఏ ఈ కి తెలియజేసి ఈరోజు పరిశీలించి త్వరితగతిన రెండు రోజుల్లో బాగు చేయించాలని ఆయన ఆదేశించారు. ఈ రోడ్డుమీద నుంచి కొమ్మన్ చెరువు అలుగు నీళ్ల పారి కయ్యపడి కొట్టుకుపోగా గ్రామ రైతులు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోడ్డు మరమ్మత్తును వెంటనే చేయించి రైతులకు రాకపోకల కు సౌకర్యం కల్పించాలని మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా తహసిల్దార్ శ్రీనివాసులు కోరారు. ఈ సమయంలో తాసిల్దార్ శ్రీనివాస్ తో పాటు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, ఆర్ ఐ ఫైజల్, రైతులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## జలదిగ్బంధంలోనే దుర్గామాత....

### వరదల నుండి కోలుకుంటున్న పాపన్నపేట మండలం...

**పాపన్నపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయ ముందు నుండి మంజీరా నది పరవాళ్ళు తొక్కుతూనే ఉంది. గత రెండు వారాల నుండి మంజీరా ఉధృతి మూలంగా దుర్గామాత ఆలయం మూసి ఉంది, దీంతో అమ్మవారు ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి పూజలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే, అయితే గత రెండు మూడు రోజులుగా పెద్ద ఎత్తున వర్షాలు కురవడం మూలంగా మంజీరా ఉధృతి మరింత పెరిగింది. దీంతో మంజీరా నది పరవళ్ళు దుర్గామాత ఆలయానికి సంబంధించిన రేకులను తాకుతూ నిజాంసాగర్ వైపు పరుగులు పెడుతున్నాయి, ఘనపూర్ ఆనకట్ట సైతం పెద్ద ఎత్తున పొంగిపొర్లుతుంది, ఇదిలా ఉండగా ఇటీవల మంజీరా ఉధృతి మూలంగా ఎల్లాపూర్ బ్రిడ్జి సైతం పొంగి పొర్లడంతో మెదక్, బొడ్మెట్పల్లి రహదారి పై వాహనాల రాకపోకలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే, కాగా వరద ఉధృతి తగ్గడం మూలంగా మళ్లీ యధావిధిగా రాకపోగలు కొనసాగుతున్నాయి, దీనికి తోడు ఉమ్మడి అరికెల గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ తండాలకు రోడ్డు సౌకర్యం కూడా తెగిపోగా శుక్రవారం సంబంధిత అధికారులు తాత్కాలిక రోడ్డు మరమ్మతు పనులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించారు. నిజాంసాగర్ బ్యాక్ వాటర్ మూలంగా పాపన్నపేట మిన్పూర్ మధ్యలోల బారా ఖానల వద్ద ఉదయం పూట కొద్దిసేపు పోలీసులు రోడ్డు ను మూసివేసినప్పటికీ నీటిమట్టం తగ్గుముఖం పట్టడంతో ఈ రోడ్డుపై రాకపోకలను పునరుద్ధరించారు. ఇదిలా ఉండగా వర్షాల మూలంగా మండలంలో పెద్ద ఎత్తున పంట నష్టం తో పాటు నివాస గృహాలు కూలిపోయిన సంగతి తెలిసిందే...

**మెదక్ అడిషనల్ కలెక్టర్ ఎం. నగేష్ పర్యటన...**

నార్సింగి పెద్ద శంకరంపేట దారిలో అర్కెల వద్ద భారీ వర్షాలకు రోడ్డు, కల్వర్టు ధ్వంసం కావడం తో మెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్ శుక్రవారం సాయంత్రం చేరుకుని రోడ్డు పరిస్థితిని పరిశీలించి మరమ్మత్తు చర్యల కోసం సంబంధిత అధికారులకు ఆదేశించారు.. నార్సింగి నుంచి పెద్ద శంకరంపేట మధ్యలో 4 వీలర్ వాహనాల రాకపోకలు నిలిపి వేయడం జరిగింది..

## రాష్ట్రంలో యూరియా పాపం బిజెపిదే

### -జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో యూరియా పాపం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. శుక్రవారం గజ్వేల్ మండలంలోని బెజుగామ, బయ్యారం, దాచారం, సింగాటంతో పాటు పలు గ్రామాల్లో చెరువు, కుంటలను పరిశీలించారు. సింగాటంలో ముంపు బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బెజుగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివారెడ్డి బుధవారం కురిసిన ఎడతెరిపిలేని వర్షంకారణంగా చెరువుకు గండి పడకుండా గ్రామస్తులు అంతా కలిసి సంచులలో ఇసుక నింపి కాపాడినందుకు తూంకుంట నర్సారెడ్డి అభినందించారు. అల్పపీడన ప్రభావం వల్ల పడిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, అధికార యంత్రాంగం పంట నష్టపోయిన రైతుల వివరాలు తీసుకుంటుందన్నారు. సాగుకు సరిపడా యూరియా కేటాయించాలని సిఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపిలు కేంద్రం వద్ద మొరపెట్టుకున్నప్పటికీ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరతపై రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు ఎందుకు పట్టించుకోవడం లేదని, రైతులపై కక్షగట్టి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు ఎద్దేవ చేశారు. రైతులు పడుతున్న ఇబ్బందులు యూరియా సమస్య పరిష్కారానికి సహకరించాల్సిన బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ప్రాంతాలను మంత్రులతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, బెజుగామ శివారెడ్డి,సుఖేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అజ్గర్, మన్నె అరుణ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందించాలి

**పరిగి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** రైతులకు సరిపడా యూరియా అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టుగా ఉండటం భావ్యం కాదని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. శుక్రవారం పట్టణంలోని ఆగ్రోస్ రైతుసేవాకేంద్రం వద్ద సరిపడా యూరియా అందించట్లే దని, రైతుసేవాకేంద్రం మూసివేసి రైతులు రోడ్డుపై ధర్నాకుదిగారు. రైతుల ధర్నాకు మద్దతుగా పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ధర్నాలోపాల్గొని రైతు లకు సంఘీభావం తెలిపారు.

# రామాయంపేటలో వర్షాలకు అపార నష్టం


ప్రగతి ధర్మారం గ్రామం వద్ద రోడ్డు దిబ్బతిన్న దృశ్యం


రామాయంపేటను ముంచెత్తిన వరద నీరు

**రామాయంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త :**

రెండు రోజులుగా రామయంపేటలో కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమై ప్రజలు తవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వరదలు ప్రజల జీవనాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఇళ్లల్లోకి మోకాళ్లలోతు వరద నీరు చేరి, బియ్యం నిత్యవసర సామాగ్రి తడిసి ముద్దయ్యాయి. ఇంట్లో కనీసం నిలబడే పరిస్థితి లేక నానా అవస్థలు పడ్డారు. వరద ముంపు వల్ల ప్రజలు, వ్యాపారులు, పంట నష్టం, రోడ్ల ధ్వంసం వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**విద్యార్థులను రక్షించిన పోలీసులు..**

రామయంపేటలో కొచ్చేరువు అలుగు పొంగి ప్రవహించడంతో మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల చుట్టూ నీరు చేరి సుమారు 350 మంది విద్యార్థులు వరదలో చిక్కుకున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులను సురక్షి తంగా బయటకు తీసుకొచ్చారు. ప్రస్తుతం కళాశాల అద్దె భవనంలో నడుస్తోంది. ఇలాంటి విపత్కర పరిస్థితులు మళ్లీ రాకుండా ఉండాలంటే, వెంటనే వారికి సొంత భవనం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**నాలా కబ్జాలే కామారెడ్డి రోడ్డు ముంపుకు కారణం..**

కొచ్చేరువు అలుగు నీరు దుర్గాబాయి దవాఖాన ప్రాంతంలో రామాయంపేటకామారెడ్డి రోడ్డుపై నడుము లోతు వరకు ప్రవహించింది. ఈ కారణంగా చుట్టుపక్కల ఉన్న చిన్న వ్యాపారులు, హోటళ్లు, మెకానిక్ దుకాణాలు తీవ్రంగా నష్టపోయారు. కొచ్చేరువుకు చెందిన నీటి కాల్వలు ఆక్రమణలకు గురై, వాటిపై అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని తెలుస్తోంది. అధికారులు వెంటనే ఆక్రమణలను తొలగించి పరిస్థితిని చక్కదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

**మోకాళ్ళ లోతు నీళ్లలో అక్కల బస్తీ...**

అక్కల బస్తీలోని ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్లనే ఈ సమస్య వస్తున్నట్లు తెలుస్తోంది. బీసీ కాలనీలో కూడా ఇళ్లలోకి నడుము లోతు వరకు నీరు చేరింది. కాలనీకి పైన ఉన్న కాలువలను ఆక్రమించి ప్లాట్లు వేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని సమాచారం. అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పోసాని చెరువు కట్ట తెగి గ్రామంలోకి నీరు..**

మండల పరిధిలోని ఆర్. వెంకటాపూర్ గ్రామం వద్ద ఉన్న పోసాని చెరువు కట్ట తెగిపోవడంతో గ్రామంలోని పలు ఇళ్లలోకి నీరు ప్రవేశించింది. దీనివల్ల నిత్యావసర సరుకులు, బియ్యం వంటివి తడిచిపోయి ప్రజలు నష్టపోయారు. వరద బాధితులకు తక్షణ సహాయక చర్యల్లో భాగంగా ప్రభుత్వం బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని కోరుతున్నారు.

**జాతీయ రహదారిపై కొత్త బ్రిడ్జిల ధ్వంసం...**

మెదక్‌ఎల్కతుర్తి నేషనల్ హైవే 765డీజీ రోడ్డుపై నూతనంగా నిర్మించిన బ్రిడ్జిలు వరద తాకిడికి ధ్వంసం అయ్యాయి. ముఖ్యంగా నందిగామ సమీపంలో ఉన్న పాత బ్రిడ్జిని కొనసాగించడం వల్ల, వరద తాకిడికి బ్రిడ్జ్ ధ్వంసం అయి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పాత బ్రిడ్జిల విషయంలో గతంలో ఆరోపణలు వచ్చినా, కాంట్రాక్టర్లు పాత బ్రిడ్జిలనే కొనసాగించడం, అధికారులు ఆమోదించడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. ఈ మార్గంలో ఉన్న అన్ని పాత బ్రిడ్జిలను తొలగించి కొత్తవి నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**విద్యుత్ సరఫరాకు అంతరాయం...**

పుష్పాల వాగు వరద కారణంగా పర్వతాపూర్ గ్రామానికి వెళ్లే దారి పూర్తిగా దెబ్బతింది. రాకపోకలు నిలిచిపోయాయి. గత నాలుగు రోజులుగా గ్రామానికి విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. విద్యుత్ పునరుద్ధరణ పనులు జరుగుతున్నప్పటికీ, రహదారిని వెంటనే బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**సహాయం కోసం ఎదురుచూపులు...**

వర్ష ప్రభావం తగ్గడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన నష్టాన్ని అంచనా వేయాలని ప్రజలు కోరుతున్నారు. పంట నష్టం, ఇళ్ల నష్టం, ధ్వంసమైన బ్రిడ్జిలు, కాలువలు, కుంటల మరమ్మత్తులకు అవసరమైన నిధులను విడుదల చేసి బాధితులను త్వరితగతిన ఆదుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.


చేర్యాల సహకార సంఘం ముందు ఆందోళన చేస్తున్న రైతులు

## యూరియా అందుబాటులో ఉంచాలి

**చేర్యాల, ఆగస్టు 26, ప్రభాతవార్త :** రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలని తెలంగాణ రాష్ట్ర సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు భాస్కర్‌రెడ్డితో పాటు రైతులు ఆందోళన చేపట్టారు. రైతులు రెండు రోజులుగా యూరియా కావాలని తిరిగినా ఒక్క బస్తాకూడా అందించడం లేదని తెలిపారు. ఇప్పటికైన అధికారులు రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఆందోళన చేపట్టిన వారిలో పొనుగోటి శ్రీనివాస్‌రెడ్డి, బండారి బాలయ్య, నరసింహులు, బుద్ధి మల్లయ్య, సతీష్, చంద్రయ్య, వ్యాసరేని రాములు, వ్యాసరేణి రాములు,ఏగుర్ల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి : బిజెపి


మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు

**చేర్యాల, ఆగస్టు 26, ప్రభాతవార్త :** పట్టణంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపి నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.మంగళవారం బీజేపి నాయకులు ఆందోళన చేపట్టిన అనంతరం పలు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి, దండ్యాల లక్ష్మారెడ్డి, బూరుగు సురేష్‌గౌడ్, పోతుగంటి రాందాసు, మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు, పూర్మ సంజీవరెడ్డి, కొట్టె చంద్రమౌళి, సయ్యద్ షాదుల్లా, వెలుగల రమేష్ పాల్గొన్నారు.

## గూడెంలోని మైసమ్మ కుంటను పరిశీలించిన డిఈ


మైసమ్మ కుంటను పరిశీలిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఆగస్టు 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడెం గ్రామం లోగల మైసమ్మకుంట ఆనకట్ట 50 మీటర్ల మేర రెండు వైపుల పగుళ్ల ఏర్పడి పాక్షికంగా దెబ్బతిని అనకట్ట తెగిపోయే ప్రమాదముందని మాజీ ఎఎంసి చైర్మన్ దేవ శ్రీనివాస్‌రెడ్డి స్థానిక రైతులతో కలిసి నీటిపారుదల డీఈ అంజయ్యలకు సమాచారం తెలపడంతో శుక్రవారం గూడెం గ్రామంలో చెరువు కట్టను డిఈ అంజయ్య, ఏఈ జగదీష్‌లు రైతులకు కలిసి పరిశీలించారు. తక్షణమే మరమ్మతులు చేపడుతామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో చౌదరి మల్లేశం, లక్ష్మణ్, రైతులు భూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కేశవరెడ్డి, బుచ్చయ్య, రాములు, బాపురావు, వెంకటేష్, రాజు, బాబ, నర్సయ్య, భూపెందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పుష్పాలవాగుకు మరమ్మతులు చేపట్టాలి

### మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి


దెబ్బతిన్న పుష్పాల వాగును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మ

**రామాయంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం పర్వతాపూర్ కాట్రీయాల్ మధ్యలో తెగిన పుష్పాలవాగును మెదక్ మాజీ శాసన సభ్యురాలు పద్మదేవేందర్‌రెడ్డి పరిశీలించారు. తెగిన కాలువను, కొట్టుకుపోయిన పంట పొలాలను చూసి ఆందోళన వ్యక్తం చేశారు. పర్వతాపూర్, కిషన్ తండా గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుని, అదే విధంగా తాగడానికి నీరు,విద్యుత్ లేక అవస్థలు పడినటువంటి విషయాలు గురించి ఆమె ప్రజల ను అడిగి తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా కాట్రియాల్లో ఈమధ్యనే కాలిన పూరిగుడిసెను , చిన్న చెరువు కట్టను, అలుగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రామయంపేట్ పిఎసిఎస్ చైర్మన్ బాది చంద్రం, పార్టీ నాయకులు ఉమామహేశ్వర్, పర్వతాపూర్ టిఆర్ఎస్ నాయకులు బోయిన స్వామి సుభాష్ కిషన్ ఈశ్వర్ శంకర్ డప్పు విజయ్, రాజు, కాట్రియల్ మాజీ సర్పంచ్ మైలారం షాములు, శ్రీశైలం రెడ్డి, బిక్షపతి, సాకలి స్వాములు, రాజు సెట్, బెల్లం మల్ రెడ్డి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి రోడ్డుపై మురికి నీటి ప్రవాహం తొలగింపు

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 29, ప్రభాతవార్త :** పట్టణంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కామారెడ్డి రోడ్డులోని జనతా మెస్ వద్ద నీటి మునిగిపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. ఈ సమస్య పై మంత్రి సూచనమేరకు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. శనివారం మురికినీరు రోడ్డుపై ఉండకుండా, సాఫీగా ప్రవహించేలా జేసిబి ద్వారా డ్రైనేజీ కాల్వల్లోని మట్టిని తొలగించే పనులు నిర్వహించారు. దీంతో నీరు బయటకు పోవడానికి మార్గం కల్పించబడింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, ఎస్సై బాలరాజు,నాయకుడు రాజేష్, సుప్రభాత రావు,మున్సిపల్ మేనేజర్ రఘువరన్, ఏఈ మహేష్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను శీఘ్రంగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.


రోడ్డు పరిస్థితులను పరిశీలిస్తున్న అధికారులు

# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్


మంత్రి వివేక్ సిఫార్సును కలెక్టర్‌కు అందజేసున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమామ్ తదితరులు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి. ఇమామ్(అత్తు) అన్నారు. ముస్లింల శ్మశానవాటికకు 5 ఎకరాల స్థలం కేటాయించాలని నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లాగా వెంటనే స్థల పరిశీలన చేసి కేటాయించాలని కలెక్టర్‌కు సూచించారని ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ హైమావతిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ముస్లింలకు శ్మశానవాటిక స్థలం కేటాయించాలని కోరినా పట్టించుకోలేదన్నారు.బీసీ బిల్లువస్తే ముస్లింలకు లాభం జరుగుతుందన్న కుట్రతో బిజెపి బిల్లును అడ్డుకుంటుందన్నారు.సిద్దిపేటలో కొంత మంది ముస్లిం నాయకులు తంజీంను తమ వ్యక్తిగతానికి వినియోగించుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారుతోనే ముస్లింలకు న్యాయం జరుగుతుందన్నారు. శ్మశానవాటిక స్థలం కేటాయించడానికి సహకరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి, పార్టీ నియోజకవర్గఇన్‌చార్జి హరికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వహాబ్, రశాద్, గయాజుద్దీన్, అజ్మత్,నజ్జు, చోటా అజ్మత్, మధు తదితరులు పాల్గొన్నారు.


ఈశ్వర మార్కేండేయ మందిరం పాలకమండలి ప్రమాణ స్వీకారం

## ఈశ్వర మార్కండేయ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం

### హాజరైన టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

**సదాశివపేట, ఆగస్టు 29(ప్రభాతవార్త):** పట్టణంలోని ఈశ్వర మార్కండేయ మందిర పాలక మండల చైర్మన్ గా వెంకన్న ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పాలకమండలి కార్యకలాపాల ద్వారా దేవాలయ అభివృద్ధి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. కొత్త చైర్మన్ వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన వెంకన్న మాట్లాడుతూ భక్తుల సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధిచేసి, పారదర్శకతతో పాలన నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సిద్దన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, దేవదాయ శాఖ ఈవో రామారావు, నాయకులు పులిమామిడి రాజు, శేఖర్, చిరు, బిట్ల ప్రేమ్, పట్లూరి నాగరాజుగౌడ్, శంకర్ గౌడ్, పాల్గొన్నారు.

## గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** నూతన సార్వజనిక్ గణేస్ ఉత్సవ కమిటి సభ్యులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కమిటి అధ్యక్షులు సంగప్ప, కార్యవర్గ సభ్యులలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, జహీరాబాద్, ఝరాసంగం మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అశోక్ శేరి, మాజీ కేతకి ఆలయ కమిటి చైర్మన్ నరసింహగౌడ్, నాయకులు తులసిదాస్ గుప్తా, యూత్ అధ్యక్షులు కళ్లెం రవి పాల్గొన్నారు.

## ఆరోతరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**మునిపల్లి,అగస్టు 29(ప్రభాతవార్త):** మనిపల్లి ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ఖాళీగా వున్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్టు మోడల్ స్కూల్ ప్రినిపాల్ డా.కె.మల్లిక తెలిపారు. ఆసక్తి గలవారు సర్టిఫికెట్లతో నేరుగా మోడల్ స్కూల్ సంప్రదించాలన్నారు.

## వీడని యూరియా కష్టాలు...

**చిన్నశంకరంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మూడు రోజులుగా కురుస్తు వర్షానికి పంటలు మునిగి పోయి రైతన్నలు దుఖంలో ఉంటే... ఒక వైపు యూరియా కష్టాలు రైతన్నను వెంటాడుతున్నాయి. ఎదుగుతున్న పంటలకు అదును దాటక ముందే ఎరువు వేయాల్సి ఉండటంతో యూరియా కోసం రైతులు అందోళన చెందుతున్నారు. పొలం పనులు వదిలి యూరియా కోసం కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి రైతు వేదిక వద్దకు యూరియా వచ్చిందని సమాచారం రావడంతో పెద్ద ఎత్తున మహిళా రైతులు, రైతులు అక్కడికి చేరుకున్నారు. ఒక్కొక్కరికి ఒక సంచి యూరియా ఇస్తుండటంతో చెప్పులను వరుసలో ఉంచి ఇంటికి వెళ్లి మహిళలను వెంట తిసుకోని వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రైతు గవ్వలపల్లి రైతు వేదిక వద్దకు చేరుకోని రైతులను, మహిళలను వరుసలో ఉంచి యూరియాను సరఫరా చేశారు. రైతులను ఇలి ఇబ్బంది పెట్టడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అరుదైన చేప లభ్యం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధి శంకరాజ్ కొండాపూర్ పంచాయతీ పరిధిలోని ప్యాటగడ్డలో రైతులకు అరుదైన చేప లభించింది. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో మంచినీటి గార్ఫిష్ చేప చెరువు మత్తడిలో దొరికినట్లు వారు తెలిపారు. మంచినీటి గార్ఫిష్ శాస్త్రీయ నామం జెనెంటోడాన్ కాన్సిలా. ఇది మంచినీటి చెరువు,నదులు సరస్సులలో జివిస్తాయి. సన్నని శరీరంతో సుమారు 45 సెంటిమిటర్ వరకు పెరుగుతాయి. మొప్ప ఆకారంలో శ్యాసాంగాలుంటాయి. ఈ చేప భూమిపై పాకుకుంటూ మరో నిటి ప్రదేశానికి వెళ్లడం దిని ప్రాముఖ్యత. తన సన్నటి పొడవుగల దవడతో చిన్న చిన్న చేపలను తింటూ జీవిస్తాయి. ఇవి ఎక్కువగా ఆగ్నేయాసిలోని దేశాలలో కనిపిస్తాయి. భారతదేశంలో గంగా-బ్రహ్మపుత్ర నదులలో అరుదుగా కనిపిస్తాయి.


ఎస్ కొండాపూర్‌లో లభించిన అరుదైన గార్ఫిష్ చేప


తహశీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## విధులు సక్రమంగా నిర్వహించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి

**కోహెడ, ఆగస్టు 29, ప్రభాతవార్త :** విధులు సక్రమంగా నిర్వహించాలని..విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.హైమావతి సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ హైమావతి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూభారతి అవగాహన సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను డిస్పోజల్ ప్రక్రియ ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని ఆరా తీసి డిస్పోసల్ ప్రక్రియ వేగవంతం చేయాలని తహశీల్దార్ సమీర్ హైమద్‌ఖాన్‌ను ఆదేశించారు. అలాగే ఆదాయ,కుల, రెసిడెన్షియల్,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్ పెండింగ్ అప్లికేషన్‌లను పరిశీలించారు. ప్రతి అప్లికేషన్ చెక్ చేసి నిర్ణిత కాల వ్యవధిలో తప్పనిసరిగా సర్టిఫికెట్స్ జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని శనిగరం రిజర్వాయర్‌ను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజర్వాయర్ మత్తడి ప్రాంతాన్ని చూడడానికి లోపలికి పర్యాటకులను అనుమతించొద్దన్నారు. వరద ప్రవాహం ఉధృతి వలన ప్రమాదాలు జరుగుతాయన్నారు. ఆమె వెంట తహశీల్దార్ తదితరులు ఉన్నారు.

## ఫైర్ అండ్ రెస్క్యూ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** పట్టణంలోని ఫైర్ స్టేషన్ కార్యాలయం ఎదుట శుక్రవారం నూతన ఫైర్ అండ్ రెస్క్యూ వాహనం, అంబులెన్సు వాహనాన్ని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లాకు, ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ప్రత్యేక రెస్క్యూటీమ్‌ను ఫైర్‌స్టేషన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా వర్షాల వల్ల ప్రజల ఇబ్బందులు ఎదురైనా, చెరువులు, వంతెన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్: 101, ఫైర్ ఆఫీసర్ కార్యాలయం మొబైల్ నెంబర్ 1) 8712699392, 2) 8712699393 నెంబర్లను సంప్రదించి ఫైర్ ఆఫీసర్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ బృందం, ప్రత్యేక రెస్క్యూ టీం సభ్యులు,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,బి రాజు నారాయణఖేడ్ మున్సిపల్ నాయకులు,తదితరులు ఉన్నారు.

## ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీ పనులను పరిశీలించిన జిల్లా అదనపు అదనపు కలెక్టర్

**నంగునూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నర్మేటలో రూ.300 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అయిల్ ఫాం ఫ్యాక్టరీని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కర్మాగార అవరణ మొత్తం కలియతిరిగి పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. అయిల్‌ఫాంలో కర్మగార పనులు తుది దశకు చేరుకున్న మూలంగా యంత్రాలు నడిచే ప్రక్రియలో మొదటి దశ నుంచి అయిల్ ఉత్పత్తి దశ, క్రూడ్ అయిల్ తయారీ వరకు క్షుణంగా పరిశీలించారు. కర్మాగార అవరణలో రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు, ఫ్యాక్టరీలో మిగిలిపోయిన పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అమె వెంట ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, అయిల్‌ఫెడ్ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.


ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

# ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలి

### హుస్నాబాద్ ఎసిపి సదానందం

**కోహెడ, ఆగస్టు 29, ప్రభాతవార్త :** పోలీసు స్టేషన్‌కువచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని హుస్నాబాద్ ఎసిపి సదానందం అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కోహెడ పోలీసు స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ వర్టికల్‌ను, రికార్డ్సు, సిబ్బంది కిట్టు ఆర్టికల్స్‌ను పరిశీలించి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్టికల్ వారీగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, ఎఎస్ఐ బాలగంగాధర్ తిలక్, కనకయ్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

**సిసి కెమెరాల నిఘా నీడలో బస్వాపూర్**

మండలపరిధిలోని బస్వాపూర్ గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలును హుస్నాబాద్ ఎసిపి సదానందం ప్రారంభించారు. అందులో ఒకటి సోలార్ సిస్టంతో ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తెలిపారు. ప్రజలకు సెన్సాప్ సెక్యూరిటీ రక్షణ కల్పించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. వినాయచవితి నవరాత్రోత్సవాలను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎసిపి సదానందం

## సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

చిన్నకోదూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త: యువత సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఎస్ఐ సైఫ్ అలీ సూచించారు.మండల పరిధిలోని రామునిపట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు ఫోక్సో, ర్యాగింగ్, ఈవీటిజింగ్, సైబర్‌నేరాలు, నూతన చట్టాలు, సోషల్ మీడియా అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. క్రమ శిక్షతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. నూతన చట్టాలు,సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు, నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేస్తాయన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే డయల్ 100కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మయ్య, షీటీం బృందం ఎఎస్ఐ కిషన్, కానిస్టేబుళ్లు మమత, రజిని, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**చిన్నకోదూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ ఆదర్శ పాఠశాలలో ఖాళీ సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.సతీష్‌కుమార్ తెలిపారు. 6వ తరగతిలో 50, 7లో 30, 8లో 20, 9లో 10, ఇంటర్ సిఈసి మొదటి సంవత్సరంలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఒరిజనల్ సర్టిఫకెట్లతో సెప్టెంబర్ 1న హాజరై అడ్మిషన్ పొందాలన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**చిన్నకోదూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామానికి చెందిన అక్కనపల్లి ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి 1995-96కు చెందిన పదో తరగతి విద్యార్థులు 50 కిలలో బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బ్యాచ్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ గ్రూపు సభ్యులతో కలిసి భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమేష్, రవిగౌడ్, రవిబాబు, వెంకట్, రమేష్, అశోక్, తిరుపతిరెడ్డి,రాజిరెడ్డి, సత్తిరెడ్డి, వెంకటేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం: డాక్టర్ లింగం

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** అన్నదానం మహాదానమని గజ్వేల్ పట్టణానికి చెందిన వైద్యుడు డాక్టర్ లింగం అన్నారు. శుక్రవారం ఆర్యవైశ్య నాయకుడు ఎన్‌బి.ప్రభాకర్ తల్లిదండ్రులు నాగలక్ష్మి, రామనాథం జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ లింగం మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సందర్భాలలో అన్నదానాలు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి అత్తెల్లి లక్ష్మయ్య, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, కాశీనాథ్, అత్తెల్లి వెంకటేష్, కైలాస ప్రశాంత్, దూబకుంట లక్ష్మణ్, గందె సంతోష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుకు గండి పడకుండా కాపాడిన గ్రామస్తులు


ఇసుక సంచులను చెరువు కట్టకు గండి పడకుండా వేస్తున్న దృశ్యం

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** రెండు రోజుల నుండి కురిసిన వర్షాల కారణంగా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన చెరువు గండి పడే పరిస్థితి ఉండడంతో గ్రామానికి చెందిన కార్యదర్శి సంతోష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు బెజుగామ శివారెడ్డి, చాకలి స్వామి, లింగంగౌడ్, బాల్‌నర్సయ్య, శంకర్‌గౌడ్, వెంకమల్ల నర్సయ్యతో పాటు గ్రామస్తులంతా కలిసి జెసిబి సహాయంతో సిమెంట్ బస్తాలలో ఇసుక నింపి చెరువు కట్టపై వేసి గండి పడకుండా చేశారు.

## పంటలను పరిశీలించిన ఎడిఎ


నీట మునిగిన వరి పంటను పరిశీలిస్తున్న ఏడిఏ బాబునాయక్

**గజ్వేల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో వర్షాల వల్ల దెబ్బతిన్న పంటపొలాలను ఏడిఏ బాబునాయక్, ఏఈఓ గణేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ బాబునాయక్ మాట్లాడుతూ రైతులు పొలాల నుండి నీరు వెళ్లేలా కాలువలు ఏర్పాటు చేసుకుంటే పంట నష్టం తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా వర్షాలు తగ్గిన తర్వాత నీటిలో మునిగిన పంటలకు 19.19.19 ఎరువు ఒక కేజీ మరియు ఫార్ములా 4 ఒక కేజీ ఎకరానికి పిచికారి చేసుకున్నట్లయితే నీట మునిగిన పంటలు తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటి వరకు గజ్వేల్ డివిజన్ పరిధిలో ప్రాథమిక అంచనా ప్రకారం వరి 643, పత్తి 300, రాయపోల్ మండల పరిధిలో వరి 183, పత్తి 52 ఎకరాలలో దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతుల వివరాలను పై అధికారులకు నివేదిక పంపించడం జరుగుతుందన్నారు.

## పార్టీలకతీతంగా కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేయాలి

**పెద్దశంకరంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మండలంలో కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు పెండింగ్లో ఉన్న చెక్కులను వెంటనే అందించాలని కోరుతూ నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాదిన్నర నుండి పెండింగ్లో ఉంచడంవల్ల లబ్దిదారులకు చెక్కులు రావడంలేదన్నారు.పార్టీలకతీతంగా అందరికి ఖీకళ్యాణలక్ష్మి చెక్కులు అందేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పట్టణంలోని ఇందిరాకాలనీ, వడ్డెరవాడలో వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీరమేష్, మాజీ ఎంపిటిసి దత్తు, నాయకులు బూత్కూరి సుభాష్, అశోక్, దుర్గయ్య తదితరులున్నారు.

## 1000 ఎకరాల వరి పంట నష్టం

**నిజాంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి నిజాంపేట మండల పరిధిలోని బచురాజ్ పల్లి, నందిగాం, రజాక్‌పల్లి, జెడ్చెరువు తండా గ్రామాలలో ముంపుకు గురైన మరియు ఇసుక మేటలు వేసిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారులు సోమలింగారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష బీభత్సానికి 1000 ఎకరాల వారి పంట నష్టం జరిగిందని త్వరలోనే ప్రభుత్వానికి నివేదిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, మోనిక, శ్రీలత, రైతులు పాల్గొన్నారు.


నష్టపోయిన వారి పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు


నారింజ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, సెట్విన్ చైర్మన్

## నారింజ ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిండు కుండలా మారిన నారింజ ప్రాజెక్టును శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. గణేష్ నిమజ్జనానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు నారింజ ప్రాజెక్టుకు బొజ్జగణపయ్యలను తీసుకు వస్తారని, ప్రాజెక్టుకు చేరుకున్న భక్తులు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే, సెట్విన్ చైర్మన్‌లు ఆదేశించారు. ఆయా గ్రామాల నుంచి ప్రాజెక్టు వద్దకు వచ్చే రోడ్లను సరిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్, ఆర్అండ్‌బి, రెవిన్యూ, పోలీసు శాఖల అధికారులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, గణేష్ ఉత్సవ కమిటిల బాధ్యులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి రాయసముద్రం చెరువు వద్ద సౌకర్యాలు


రాయసముద్రం చెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వినాయక నిమజ్జనాలను పురస్కరించుకుని జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఓల్డ్ రామచంద్రాపురంలోని రాయసముద్రం చెరువు వద్ద కొనసాగుతున్న పనులను శుక్రవారం కార్పొరేటర్, స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ పరిశీలించారు. గణపతి నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఎదురవకుండా చూడాలని అధికారులను ఆమె ఆదేశించారు. చెరువు నిండు కుండలా మారిందని, ఎవరినీ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెరువు వద్ద తెలంగాణ పోలీసు విభాగం ద్వార కొనసాగుఉతున్న సిసి కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఎంటహెచ్ విజయ్‌మోహన్, ఎస్ఎస్ కేశవులు, ఎస్ఆర్పి మల్లికార్జున్, ఏఈలు దివ్య, తిరుపతయ్య, సూపర్‌వైజర్‌లు మల్లికార్జున్, ఇజాజ్, ఆత్మ కమిటి డైరెక్టర్ కావలి నగేష్, చిగురు శ్రీను, అప్పల భాస్కర్, కిరణ్‌గౌడ్, రాములు యాదవ్, స్వామాట్, సుంకుస్వామి, రఫీక్, మల్లేష్, హన్మంతు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి మౌలిక సదుపాయాల పరిశీలన


అధికారులతో మాట్లాడుతున్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వినాయక నిమజ్జన కార్యక్రమాలకు వెళ్లే ప్రధాన రహదారులు, మండలపరిధిలోని కొత్తూరు నారింజ ప్రాజెక్టు సమీపంలో మౌలిక సదుపాయాలను శుక్రవారం సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి పరిశీలించారు. అల్లోల్ ప్రధాన రోడ్డు నుంచి కొత్తూర్ నారింజ ప్రాజెక్టు వరకు రోడ్డును పరిశీలించి నారింజ ప్రాజెక్టు సమీపంలో విద్యుత్‌దీపాల ఏర్పాటు, పరిశుభ్రత తదితర పనులను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో గణపతులను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ మాజీ చైర్మన్ మంకాల్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని, నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కొత్తూర్ మాజీ సర్పంచ్ జగన్మోహన్, హర్షవర్ధన్‌రెడ్డి, అశ్విన్ పాటల్, జగదీశ్వర్ రెడ్డి, బనోత్ రాజునాయక్, జగదీశ్‌గుప్తా, సర్వజనిక్ ఉత్సవ కమిటి అధ్యక్షుడు సంగప్ప ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రంగా అరుణ్ పాల్గొన్నారు.

## ఉన్నత ఉద్యోగాలు సాధించాలి : ఎమ్మెల్యే


పాఠకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 28 ప్రభాతవార్త :** విద్యార్థులు బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్‌లోని తహసీల్దార్ గ్రౌండ్‌లోగల గ్రంథాలయాన్ని సందర్శించి చదువుకోడానికి వచ్చిన విద్యార్థులకు గ్రంథాలయంలో సౌకర్యాలు, అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం మరిన్ని కాంపిటేషన్ పుస్తకాలను అందుబాటులో తెచ్చేలా ఏర్పాటు చేస్తానన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, నియోజకవర్గం వ్యవసాయ అధికారి నూతన్ కుమార్,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సెప్టెంబరు 13న జాతీయ లోక్ అదాలత్

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సెప్టెంబరు 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను పురష్కరించుకుని శుక్రవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్‌జడ్జి దాసరి బ్లెస్సి, న్యాయవాదులతో, పోలీసు ఉన్నతాధికారులతో సీనియర్ సివిల్ జడ్జి జి కవితాదేవి ప్రత్యేకంగా సమావేశమై సూచనలు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కవితాదేవి మాట్లాడుతూ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా పోలీసులు, న్యాయవాదులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. రాజీ మార్గమే రాజ్యామర్గమని గుర్తు చేశారు. గ్రామాల్లో లోక్ అదాలత్‌పై ప్రచారం చేయాలని సూచించారు. లోక్ అదాలత్‌పై ఏ సమాచారం కావాలన్నా తహసీల్దార్, పోలీసు ఠాణాలను, న్యాయవాదులను, మండల లీగల్ సర్వీసెస్ కమిటి కార్యాలయాన్నిన్ని సంప్రదిస్తే సమాచారం అందిస్తారన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, ఉపాధ్యక్షులు మాణెన్న, న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు కానిస్టేబుళ్ల, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే సంజీవరెడ్డి


కమలాపూర్ చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, ఆగస్టు 29, ప్రభాతవార్త:** భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎస్గి, గౌడ్‌గామ్, జన్వాడ, ఔదాత్‌పూర్,కారముంగి గ్రామాల పరిసరాల్లోని పంటలను, చెరువులను, మంజీరా నది ప్రవాహాన్ని, కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు కట్టలు తెగి పంటలు నీట మునిగాయని, ప్రభుత్వం దృష్టికి రైతుల విషయాన్ని తీసుకెళ్లి సహాయక చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామన్నారు. వినాయక నిమర్జనానికి చెరువుల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. చెరువుల పరిసరాలల్లో నిమర్జనానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

### కమలాపూర్ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

**మనూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కమలాపూర్ చెరువును శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. చెరువును పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్యేతో రైతులు మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిలు కమలాపూర్ చెరువును మిని ట్యాంక్ బ్యాండ్ చేస్తామని మాయమాటలు చెప్పి తమతో ఓట్లు దండుకున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుష్ కటింగ్, జంగిల్ కటింగ్ చేయించకున్నా చేయించినట్లు బిల్లులు లేపుకున్నారని, ఇదేం అని ప్రశ్నిస్తే తమపై దౌర్జన్యానికి పాల్పడ్డాని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కమలాపూర్ చెరువుకు ఆయా గ్రామాల నుంచి వినాయకులను నిమర్జనం చేసుకునేందుకు వస్తారని, అందుకు అధికారులు త్వరగా చెరువు పరిసరాలను పరిశుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని, చెరువుకు వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈఈ విజయ్‌కుమార్, రమేశ్‌చౌహాన్, మాజీ ఎంపిటిసి సభ్యులు దొండిరావు, బి రాజు, బాపురావు, ఆకాష్‌రావు పాటిల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పండరినాథ్ పాటిల్, మున్సిపల్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నారాయణరావు, సుధాకర్, ఆనంద్, అనీల్, అంజిరెడ్డి, అరవింద్‌రెడ్డి, వెంకట్ నాయక్, మాజీ సర్పంచ్ కిట్టు తదితరులు పాల్గొన్నారు.


న్యాల్‌కల్‌లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన అధికారులు

## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన అధికారులు

న్యాల్‌కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త: మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి కె రవీందర్‌రెడ్డి, మండల అభివృద్ది అధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి మారుతి రాథోడ్, సొసైటీ చైర్మన్ సిద్ధలింగయ్యస్వామిలు సందర్శించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలపై అధికారులు, నాయకులు విద్యార్థినులకు అడిగి తెలుసుకున్నారు.

## కోతకు గురైన రోడ్డును పరిశీలించిన తహసీల్దార్


రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిని పరిశీలిస్తున్న తహసీల్దార్ మల్లయ్య

**అల్లాదుర్గం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** భారీ వర్షాలతో అల్లాదుర్గంలో 161 జాతీయ రహదారికి వెళ్లే బీటీ రోడ్డుకు శుక్రవారం తహసీల్దార్ మల్లయ్య పరిశీలించారు. గ్రామంలోని బట్టి కుంట చెరువు నిండుకోవడంతో కట్ట తెగిపోయి వరద నీరు రోడ్డుపై ప్రవహించడంతో రోడ్డు కోతకు గురయిన విషయం పాఠకులకు విధితమే. రోడ్డు గుండా ప్రయాణం భారం కావడంతో ఎస్ఐ శంకర్ రోడ్డుపై నుంచి వాహనాలు ప్రయాణించకుండా రోడ్డుపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. రోడ్డుపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారినట్లు తెలుసుకున్న తహసీల్దార్ మల్లయ్య రోడ్డును పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు తహసీల్దార్ దృష్టికి తెచ్చారు.

## రాయిపల్లిలో క్రీడా దినోత్సవం

**మనూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం యూత్ ఫర్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని అంతర్జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు యూత్ ఫర్ హ్యూమానిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పండరి, రాజు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బండి శ్రీనివాస్, యూత్ ఫర్ హ్యూమానిటీ సభ్యులు హాశం, అమీర్, సలీమ్, అసద్, రెహ్మాన్, ఇర్ఫాన్,ఫర్హాన్, ఆదిల్, కైఫ్, జాకీర్, జహంగీర్, విద్యార్థులు పాల్గొన్నారు.


రాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం


జడ్పీహెచ్ఎస్‌లో తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

## మిర్జాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో తెలుగు భాష దినోత్సవం

**న్యాల్‌కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిర్జాపూర్(బి) గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గిడుగు వెంకటరామూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు గిడుగు వెంటక రామమూర్తిగా అన్మోల్‌సాయి, తెనాలి రామకృష్ణగా ప్రణీత్ వేసిన వేషాధారణలు ఆకట్టుకున్నాయి. ఈసందర్బంగా తెలుగు ఉపాధ్యాయురాలు లక్ష్మిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## వినాయక నామస్మరణతో మార్మోగుతున్న గ్రామాలు

**న్యాల్‌కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాలు వినాయక నామస్మరణతో మార్మోగుతు న్నాయి. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయక చవితి పర్వదినాన గ్రామాల్లో కొలువుదీరిన ఏకదంతుడిని ఉదయం, సాయంత్రం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

**వట్‌పల్లి, ఆగస్టు 29(ప్రభాతవార్త):** వట్‌పల్లి మండలం పోతులబోగుడలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఖాళీగా వున్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్టు ప్రిన్సిపాల్ ధీనా పేర్కొన్నారు. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు వివధ తరగతులలో వున్న సీట్లకు అడ్మిషన్లు జరుగుతున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ధృవపత్రాలతో హాజరుకావాలని ఆమె కోరారు.

కనీస వేతనం.26 వేలు సాధనకు

## సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 29, ప్రభాతవార్త :** పెరిగిన ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 26,000/ పెంచాలని, చట్ట బద్ధమైన సౌకర్యాలు ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ వీడిఏ ఓటి లీవులు వంటివి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సి ఐ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం చలో కలెక్టరేట్ నిర్వహించి, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ గేట్లు ఎక్కి ఆందోళన చేశారు అధికారులు బయటికి రావాలని కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలపై స్పందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. కలెక్టరేట్ ఏవో,కార్మిక శాఖ ఏఎల్ఓ అధికారులు వచ్చి మెమోరండం తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు కాంట్రాక్ట్ వర్కర్స్.. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. పాండురంగ రెడ్డి, పి. బాగారెడ్డి, వి ప్రవీణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు బి నాగేశ్వరరావు ఎం యాదగిరి, విద్యాసాగర్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ నాయకులు మల్లారెడ్డి మహేష్ వెంకటేష్ శంకర్ సత్తిబాబు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక బాధ్యత

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య


పాఠశాల హెచ్ఎంతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

**చౌటకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక బాధ్యత అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ జి.ప్రావీణ్య అన్నారు. చౌటకూరులో శుక్రవారం కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 8, 10వ తరగతులను పరిశీలించారు. 10 విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా అని తెలుసుకున్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు సదుపాయాలు ఉన్నాయా అని ప్రధానోపాధ్యాయురాలు అనురాధను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారని, స్థలం అవసరమని హెచ్ఎం అనురాధ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని బస్తీ దవఖానాను తనికి చేసి రికార్డులను పరిశీలించారు. బస్తీ దవఖానాకు ప్రజలు వస్తున్నారా అని డాక్టర్ సాయికిరణ్‌ను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. అటుగా ఉన్న అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఎదుగుదల, తరుగుదలపై అంగన్‌వాడి కార్యకర్త సత్యలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్బిణీలకు,బాలింతలకు, చిన్నారులకు అందచేస్తున్న పౌష్టికాహారం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు.గ్రామంలోని ఆయుర్వేదిక ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉన్నాయని డాక్టర్ సబిత, ఫార్మసిస్టు నర్సయ్య, సిబ్బంది అజీంలను అభినందించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ అనుదీప్, ఎంపిడిఓ శంకర్, పిఆర్ఏ ఈఈ శశికుమార్, ఆర్ఐ ప్రమోద్, పిఆర్‌టియు మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సందీప్‌గౌడ్ తదితరులు ఉన్నారు.


బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునితారెడ్డి

## వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### ఎమ్మెల్యే సునితారెడ్డి

**కొల్చారం, ఆగస్టు 29(ప్రభాతవార్త):** అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతలక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. తుక్కాపూర్ గ్రామ శివారులోని మంజీరా నదిలో గల్లంతైన టేక్మాల్ ప్రమీల కుటుంబాన్ని సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. అంతకుముందు రంగంపేట గ్రామ శివారులోని ఆశ్రమంలో అమ్మవారికి పూజలు నిర్వహించి మాధవానంద సరస్వతి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సంగాయపేట పెద్ద చెరువుకు గండిపడిన ప్రదేశాన్ని పరిశీలించి గంగమ్మ తల్లికి పూజలు చేశారు. అలాగే వరిగుంతం గ్రామ శివారులోని బ్రిడ్జిపై ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్‌కుమార్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, మాజీ జెడ్పీటిసి మేఘమాల సంతోష్, యూత్ ఐకాన్ రవితేజరెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాగారెడ్డి, తుక్కాపూర్ ఆంజనేయులు, తుక్కాపూర్ రవీందర్, సోమ నర్సింలు, భాను ప్రకాష్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహం : ప్రిన్సిపాల్

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రి కళాశాలలో శుక్రవారం ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ తెలిపారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయన్నారు. విద్యార్థులు కళాశాలలో నిర్వహించే ప్రతి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడాకారులకు ప్రభుత్వ రక్షణ, ఆయా విభాగాల్లో ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురష్కరించుకుని నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమంలో శారీరక విద్యా విభాగం నుంచి డాక్టర్ అశ్విని, ఎన్‌సీసీ విభాగం నుంచి డాక్టర్ విజయ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి

**సిర్గాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సంతోష్ చారి పేర్కొన్నారు. గత సంవత్సరం పాఠశాల విద్యార్థి గోకుల్ రాష్ట్రస్థాయి క్రీడల్లో పోటీపడి కాంస్య పతకాన్ని సాధించాడని గుర్తు చేశారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యంతోపాటు క్రీడల్లో ఎదుగుతారన్నారు.

## మలిఖార్జునపల్లి పాఠశాలలో కళావేదిక ఏర్పాటు

**మునిపల్లి,ఆగస్టు 29(ప్రభాతవార్త):** మండల పరిధిలోని మల్లికార్జునపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళావేదిక నిర్మించనున్నట్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్‌కురుమ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయులు, మాజీ ఉప సర్పంచ్ విఠల్‌రెడ్డితో పాటు గ్రామస్థులతో కలసి కళావేదిక నిర్మాణంపట్ల చర్చించారు. రూ. 25 వేల విజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయకుమార్‌రాజు పేరున సుదరలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేసినట్టు ఆయన తెలిపారు. కళావేదిక ఏర్పాటుతో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సహించినట్టయిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ విఠల్‌రెడ్డి, మ్యాతరి బాల్‌రాజ్, బుక్క ఫాతు, జాకీర్, పాండు ఉపాధ్యాయులు అశోక్‌కుమార్, రమణ, గుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లిలో రేషన్ కార్డుల పంపిణీ

**మునిపల్లి, ఆగస్టు 29(ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఖమ్మంపల్లిలో శుక్రవారం రేషన్‌కార్డులను మండల ప్రత్యేకాధికారి రామచారి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు నూతన రేషన్‌కార్డులు మంజూరుతో వారి కళ్లలో ఆనందం కన్పిస్తుందన్నారు. ఖమ్మంపల్లిలో 22 నూతన రేషన్ కార్డులు మంజూరుకాగా, మరో 72 మంది పేర్లను కార్డులలో ఎంట్రీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సధాకర్‌రెడ్డి,ఎంపిడిఓ హరినందన్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్, మాజీ ఎంపిపి రాంరెడ్డి, నాయకులు టి.సంగమేశ్వర్,మాజీ ఎంపిటిసి సభ్యుడు బుర్కల పాండు, నాయకలు మల్లన్న, అంజిరెడ్డి, రుద్రక్రిష్ణ, గుడ్డుపటేల్, గుజ్జరి పాండు తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఏఓ

**న్యాల్‌కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రేజింతల్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీటి పాలైన పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ రైతులతో కలిసి పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందచేస్తామన్నారు. నీటిపాలైన పంటలను రక్షించుకోవాలని, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అభినాష్ వర్మ వివరించారు.

## వినాయకుడిని దర్శించుకున్న కార్పొరేటర్

**రామచంద్రాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారతీనగర్ డివిజన్‌లో ఎంఐజీ బి పార్కు, సి పార్కు, జవీద్ పార్కు, నవ భరాత్ పార్కులలో భక్తులచే పూజలందుకుంటున్న వినాయకులను కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి దర్శించుకున్నారు. గణపతి మండపానికి చేరుకున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డిని మండపాల నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలుకాగా మండపంలో కొలువున్న విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏకదంతుడి మండపల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.

## నిత్యపూజలందుకుంటున్న గణనాథుడు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** పట్టణంలో గణేశ్ నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పట్టణంలోని ఎక్స్‌ట్రీమ్ జిమ్ నిర్వాహకడ మ్యాకల శేఖర్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి వద్ద నిత్యం పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పూజల్లో భాగంగా శుక్రవారం ఎక్స్ ట్రీమ్ జిమ్‌లో ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో తెలుగు భాషా దినోత్సవం

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 29, ప్రభాతవార్త :** గిడుగు వెంకట రామమూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్‌ల జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడ దినోత్సవాలను శుక్రవారం సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. .తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ తెలుగు భాషోపాధ్యాయులు, విద్యార్థుల చేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ విజయ్ కుమార్‌రెడ్డి, ఈ.అరుణారెడ్డి, ఈ. జయ బాల రెడ్డి , ప్రదీప్ లక్కిశెట్టి గిడుగు వెంకట ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



తెలుగు భాష ఉత్సవంలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు